# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- బీఆర్ఎస్‌లోకి గట్టు మండలానికి చెందిన వందమంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు
- కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో కలిసి జై తెలంగాణ నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల,సెప్టెంబర్30: కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని, పార్టీకి అండగా కార్యకర్తలు ఉండాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని లింగాపురం, గంగిమాన్‌దొడ్డికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ వడ్డెర కులానికి చెందిన వెంకటేశ్, నర్సింహులు, నరేందర్, ఆంజనేయులు, మల్లికార్జున, మునిస్వామి, నీలప్ప, నాగరాజు, నరేందర్, కృష్ణప్ప, తిమ్మప్ప తో పాటు 100మంది కార్యకర్తలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గంగిమాన్ దొడ్డి గ్రామానికి చెందిన కొత్తబాయి నల్లారెడ్డి, ఈరన్న, వీరేశ్, నర్సప్ప, ఉరుకుందు, రాముడు, నర్సింహులుతో పాటు మరో 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీలో చేరిన కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. పార్టీలో చేరిన కార్యకర్తలను కాపాడుకుంటానని తెలిపారు. రాష్ట్రంలో పార్టీలతో సంబంధం లేకుండా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తొమ్మిదేండ్లలో తెలంగాణలో జరిగిందన్నారు. కార్యకర్తలను కళ్లలో పెట్టి చూసుకుంటామని కార్యకర్తలు పార్టీకి అండగా నిలిచి రాష్ట్రంలో,గద్వాలలో బీఆర్ఎస్ జెండాఎగరడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప,గ్రంథాలయ చైర్మన్ రామన్‌గౌడ్, కౌన్సిలర్ నాగిరెడ్డి, నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



సుంకేసుల డ్యాంలో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే అబ్రహం, కన్జ్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప

## కేసీఆర్ హయాంలో చేతివృత్తులకు జీవం

రాజోలి, సెప్టెంబర్ 30: మండలంలోని సుంకేసుల డ్యాంలో శనివారం ఎమ్మెల్యే అబ్రహం, కన్జ్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్పతో కలిసి 5.20 లక్షల చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వం మత్స్యకారులను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తుందన్నారు. స్వరాష్ట్రం ఏర్పాటు తర్వాత అన్నివర్గాల వారికి న్యాయం చేస్తూ చేతివృత్తులకు జీవం పోస్తున్న మహనీయుడు ముఖ్యంత్రి కేసీఆర్ అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుగుణమ్మ, జెడ్పీ కోఆప్షన్ నిషాక్, వైస్ ఎంపీపీ రేణుక, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు గోపాల్, మాజీ సర్పంచులు శ్రీరాంరెడ్డి, గంగిరెడ్డి, మత్స్యకారులు పాల్గొన్నారు.

## బీచుపల్లి ఆలయ హుండీ లెక్కింపు

ఇటిక్యాల, సెప్టెంబర్ 30: బీచుపల్లి క్షేత్రంలోని ఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపును శనివారం నిర్వహించారు. జూన్ 22నుంచి సెప్టెంబర్ 30వరకు స్వామివారికి నగదు రూపంలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. రూ.11,12,896లు నగదు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి రామన్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరి, ఆంధ్రాబ్యాంక్ గద్వాల బ్రాంచ్ సిబ్బంది, వనపర్తి సాయిసేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది అర్చకులు తదితరులు ఉన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ

ధరూరు, సెప్టెంబర్ 30: రైతులందరికీ రుణమాఫీ అవుతుందని అల్వాల్‌పాడు సర్పంచ్ వీరన్నగౌడ్ అన్నారు. శనివారం పంచాయతీలోని ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలోని రైతులకు రుణమాఫీ వివరాలు తెలియజేశారు. అలాగే ఏఈవో ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులు నానో యూరియా వాడడం వల్ల తగ్గే పంట పెట్టుబడి గురించి వివరించారు.

## కలరింగ్ కోసం విరాళం

గట్టు, సెప్టెంబర్ 30: మండలంలోని ఇందువాసిలో వాల్మీకి గుడి కలరింగ్ కోసం గట్టు సర్పంచ్ ధనలక్ష్మి రూ.50వేల విరాళం ఇచ్చినట్లు గ్రామ వాల్మీకి కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకన్నకు బీఆర్ఎస్ నాయకుల పూజలు

గట్టు, సెప్టెంబర్ 30: అసెంబ్లీ నగరా త్వరలో మోగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు గట్టు మండలంలో ప్రచారం షురూ చేశారు. బోయలగూడెం నుంచే ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బోయలగూడెం వెంకన్నకు పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రామాంజనేయులు, వీరేశ్‌గౌడ్, హనుమంతురెడ్డి, రంగస్వామి, బజారి, వెంకటేశ్, శివ, వీరభద్రప్ప, బొజ్జయ్య, ఈరన్న ఉన్నారు.

## 'స్వచ్ఛ సర్వేక్షణ్' విజేతలకు ప్రశంసాపత్రాలు

అయిజ, సెప్టెంబర్ 30: గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శనివారం కమిషనర్ నర్సయ్య ప్రశంసా పత్రాలు అందజేశారు. వ్యాసరచన పోటీల్లో శివ, సాయి హర్షిత, పల్లవి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలువగా, డ్రాయింగ్ పోటీల్లో నవీన్‌కుమార్, రేణుక, నవీన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ కనబర్చినట్లు కమిషనర్ తెలిపారు.

## ప్రతి రోగికీ వైద్య పరీక్షలు నిర్వహించాలి

అయిజ, సెప్టెంబర్ 30:గ్రామంలోని ప్రతి రోగికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని, రికార్డులో నమోదు చేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి రాజు హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల వైద్యులకు సూచించారు. శనివారం మండలంలోని ఉప్పల క్యాంపు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌ను కోఆర్డినేటర్లు శ్యాంసుందర్, మక్సూద్‌తో కలిసి తనిఖీ చేశారు. వైద్యులు సమయపాలన పాటించాలన్నారు.

## ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలి

వడ్డేపల్లి, సెప్టెంబర్ 30 : తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేని మోదీకి తెలంగాణ రాష్ట్రంలో అడుగుపట్టే అర్హతలేదని పీయూ బీఆర్ ఎస్వీ కన్వీనర్ గడ్డం భరత్ అన్నారు. శాంతినగర్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి పథకానికి జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సర్వీస్ ఓటర్ల జాబితా నివేదిక ఇవ్వండి : కలెక్టర్

గద్వాల, సెప్టెంబర్30: జిల్లాలో సర్వీస్ ఓటర్ల జాబితాతో పాటు, ఫారం–6కు సంబంధించి తిరస్కరణకు గురైన వాటి వివరాలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా నివేదిక పంపాలని కలెక్టర్ తాసీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో తాసీల్దార్లతో సమావేశమయ్యారు. జిల్లాలో సర్వీస్ ఓటర్ల జాబితా, ఈఆర్ఓ నెట్ ఫారం–6లో తిరస్కరణకు గురైన కేసులను చెక్ చేయాలని సూచించారు. ఫారం–6,7,8 రిజెక్ట్ వివరాలు, ఎందుకు రిజెక్ట్ అయ్యిందో పూర్తి వివరాలు నమోదు చేయాలని, రిజెక్ట్ అయిన ఫారాలలో అర్హత ఉండి ఎందుకు రిజెక్ట్ అయిందో వాటి వివరాలు నివేదికలో పొందుపర్చాలన్నారు. ఫారం–6,7,8 మరోసారి పరిశీలించి బీఎల్‌వోలు పూర్తి సమాచారం నమోదు చేసేలా తాసీల్దార్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్ చేసుకున్న తర్వాత ఈ ఆర్వో లాగిన్‌లో పొందుపర్చాలన్నారు. ధరణి మాడ్యుల్స్‌పై మాట్లాడుతూ ఒక గ్రామం నుంచి వచ్చిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించడానికి సిబ్బంది స్థానికంగా ఉండి పంచనామా చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూమి అయినా, దరఖాస్తు ఇచ్చిన వారు పొజీషన్‌లో ఉన్నారా లేదా అనేది చెక్‌చేయాలని, ఫొటో పంపించాలని ఆదేశించారు. భూములకు సంబంధించిన సర్వే రిపోర్టు తీసుకొని పూర్తి సమాచారం రెవెన్యూ రికార్డుల్లో ఉండాలని కలెక్టర్ చెప్పారు. ధరణికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరలో పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్ఐలు పరిశీలించి పంచనామా నిర్వహించి వాళ్లు కాస్తులో ఉన్న ఫొటో తీసి రిపోర్టు పంపాలన్నారు. నిజమైనా లబ్ధిదారుల కాదా గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించి అసలైనా లబ్ధిదారుల జాబితా రూపొందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డీవో చంద్రకళ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌కు అమృత్ కలశయాత్ర

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 30: మల్దకల్ మండలం అమరవాయి జెడ్పీహెచ్ఎస్ నుంచి మేరి మట్టి.. మేరా దేశ్ కార్యక్రమంలో అమృత్ కలశయాత్రను నిర్వహించారు. మట్టితో చేసిన కలశాన్ని అలంకరించుకొని శనివారం విద్యార్థులు గ్రామంలో ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయానికి చేరుకొన్నారు. డీఈవో సిరాజుద్దీన్‌తో కలిసి కలెక్టర్ క్రాంతి, ఎస్పీ సృజనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తి భావనను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో హంపయ్య, రామిరెడ్డి, జానకమ్మ, సుమలత, అనిత, వీణ, నాగరాణి ఉన్నారు.

## ఎస్సీ,ఎస్టీలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

గద్వాల, సెప్టెంబర్30: ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ప్రభుత్వం కల్పించిన రాజ్యాంగ హక్కులను ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలని, వారికి సంబంధించిన పోలీస్ కేసుల్లో జాప్యంలేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఐడీవోసీలో ఎస్పీ సృజనతో కలిసి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఎస్పీ సృజన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలకు న్యాయం జరిగేలా తమశాఖ కృషి చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులు రిజిస్టర్ చేస్తున్నామని, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వ ర్లు, అధికారులు, పీపీ రాంబక్ష్ కమిటీ సభ్యులు పెద్దబాబు, మనిరాజు, హనుమంతు, రాధమ్మ, కరుణాకర్ పాల్గొన్నారు.

**శాస్త్రవేత్త జిల్లాకే గర్వకారణం..**



శాస్త్రవేత్త కృష్ణను సన్మానిస్తున్న కలెక్టర్ క్రాంతి

పేదరికంలో ఉంటూ కష్టపడి చదువుకొని ఇస్రో శాస్త్రవేత్తగా ఎదిగిన కుమ్మరి కృష్ణ జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ అన్నారు. ఐడీవోసీలో ఉండవెల్లి గ్రామానికి చెందిన ఇస్రోశాస్త్రవేత్త కృష్ణను కలెక్టర్ సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణ ఉండవెల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడి యం చదివి, కుటుంబ ప్రోత్సాహంతో ఇస్రో సైంటిస్ట్‌గా ఎదిగాడని చెప్పారు. ఇది జిల్లాకే కాకుండా దేశానికే గర్వకారణమని తెలిపారు. జిల్లా స్వీప్ ఐకాన్‌గా ఎన్నిక కాబడ్డారని తెలిపారు. కృష్ణ మాట్లాడుతూ బీటెక్ కంప్యూటర్ సైన్స్ ద్వారా సైంటిస్ట్ కెమెరా విభాగంలో పని చేస్తున్నట్లు చెప్పారు. చంద్రయాన్–3 విజయవంతం కావడంలో తమవంతు పాత్ర ఉండడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం తల్లిదండ్రులు మద్దిలేటి, లక్ష్మీదేవిని సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310339

WANTED

★సెక్యూరిటీ గార్డ్స్: 2 సం||ల నుండి 3 సం|| కనీస అనుభవము, వయస్సు: 20 సం||ల నుండి 45 సం||లు, 10th పాస్/ ఫెయిల్, ఎత్తు: 5'6'', 8 గం||ల డ్యూటీ, జీతం: 11,300/– నుండి 13,500/–. పాలమూరు యూనివర్సిటీ దగ్గర మహబూబ్‌నగర్ టౌన్, గద్వాల్ & కొల్లాపూర్ నందు పనిచేయుటకు కావలెను. ఫోన్: 9392382899, 9989121888.
NT-310389

★వంట మాస్టర్స్ & హెల్పర్స్ కావలెను. పాలమూరు యూనివర్సిటీ దగ్గర మహబూబ్‌నగర్ టౌన్, గద్వాల్ & కొల్లాపూర్ నందు పనిచేయుటకు కావలెను. Ph: 9392382899, 9989121888.
NT-310388

PLOT FOR SALE

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183– 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/– బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

WANTED REPORTERS

★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373
NT-318380-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794